
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
గురువారం 14 మే 2026

# కరవు సీమలో యుద్ధ విమానాలు ఎగరబోతున్నాయి

అనంతపురం, మే 13 (అనంత ప్రభ)
కరవు సీమకు అంతర్జాతీయ సంస్థ కియాను తీసుకొచ్చిన ఘనత.. అదే కరవు సీమలో రేపు యుద్ధవిమానాల తయారీ పరిశ్రమను తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇది సీబీఎన్ బ్రాండ్ కు.. మంత్రి నారా లోకేష్ కృషికి నిదర్శనమన్నారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి గల్లా టౌన్ షిప్ లో టిడిపి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి లోకేష్ రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నట్టు తెలిపారు. గురువారం పుట్టపర్తికి ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకుని అక్కడి నుంచి బత్తలపల్లికు వచ్చి ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శిస్తారన్నారు. ఆ తర్వాత సాయంత్రం 7గంటలకు శ్రీనగర్ కాలనీలో గల్లా టౌన్ షిప్ లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పాల్గొంటారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చాలాసార్లు అనంతపురం జిల్లాకు వచ్చినప్పటికీ ఈసారి పర్యటనకు చాలా ప్రత్యేకత ఉందన్నారు. జిల్లాకు జీవనాడి లాంటి ఆర్డీటీ సంస్థకు గత వైసీపీ ప్రభుత్వంలో ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ ఆగిపోయిందన్నారు. వైసీపీ నాయకుల నిర్లక్ష్యం వలన ఆర్డీటీ సేవలు ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. లక్షలాది మందికి సేవలందించే సంస్థ కార్యకలాపాలు ఆగకూడదని.. యువగళం పాదయాత్రలో మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని హోం మంత్రి అమిత్ షా తో పలుసార్లు సంప్రదింపులు జరిపారన్నారు. ఆ తర్వాత నారా లోకేష్ ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా ఆర్డీటీ గురించి ప్రత్యేకంగా మాట్లాడారన్నారు. ఆయన కృషి వలనే ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయిందన్నారు. అందుకే మంత్రి నారాలోకేష్ కు కృతజ్ఞతలు చెప్పడంతో.. అలాగే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో జిల్లాకు వస్తున్న తరుణంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ క్యాడర్ మొత్తం సిద్ధంగా ఉందన్నారు.

రైతు కుటుంబం నుంచి వచ్చిన నన్ని ఎమ్మెల్యేని చేశారు

ఒక సామాన్య రైతు కుటుంబం, బండమీదపల్లి గ్రామం నుంచి వచ్చిన నన్ని ఎమ్మెల్యేగా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, మంత్రి నారా లోకేష్ గారికి టీడీపీకే దక్కుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 23వేల మెజార్టీతో విజయాన్ని ఇచ్చారన్నారు. ఈ రెండేళ్లలో పార్టీ మరింత బలపడిందన్నారు. ఇంకా కార్యకర్తల్లో స్థైర్యం నింపడంతో పాటు భవిష్యత్ లో పార్టీ నిర్వహించబోయే కార్యక్రమాల గురించి మంత్రి లోకేష్ దిశా నిర్దేశ్యం చేసేందుకు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారన్నారు. అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో ఎలాంటి విబేధాలు లేవన్నారు. ఇక్కడ ఉన్నది ఒక్కటే పార్టీ, ఒక్కటే కుటుంబం అన్నారు. వివాదాలకు, విబేధాలకు అవకాశం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

సూపర్ సిక్స్ అమలు దగ్గర నుంచి యుద్ధవిమానాల వరకు

గత ఐదేళ్ల జగన్ రెడ్డి వినాసక పాలనలో అనేక సంఘటనలు రాష్ట్రంలో చూశామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. వ్యవస్థల్ని ధ్వంసం చేసి..రాష్ట్రాన్ని నాశనం చేశాడన్నారు. కూటమి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం కొన్ని నెలలకే ఈ పరిస్థితిని చక్కదిద్ది.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిల్



యాక్ట్ రద్దు వంటివి చేశారన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నారని.. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 3సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారన్నారు. పాఠశాల ప్రారంభమైన రోజే ప్రతి విద్యార్థికి 15వేలు తల్లికి వందనం అందిస్తున్న ఘతన కూటమి ప్రభుత్వానికి, మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. స్త్రీ శక్తి కింద 65కోట్ల ప్రయాణాలు మహిళలకు ఉచితంగా అందించారన్నారు. దివ్యాంగ శక్తి ద్వారా దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణ అవకాశం కల్పించారన్నారు. 436కోట్లు ఆటో డ్రైవర్లకు సాయం చేసినట్టు చెప్పారు. పీ4 ద్వారా 2లక్షల కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చారన్నారు. 23నెలల కాలంలో 5లక్షల 50వేల ఇళ్లు పేదలకు అందించామన్నారు. జగన్ అమరావతిని నాశనం చేయాలని చూశాడని.. ఇప్పుడు కూటమి వచ్చాక 50వేల కోట్లతో అమరావతిలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. చాలా భవనాలు త్వరలోనే పూర్తవుతాయన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు గత టీడీపీ ప్రభుత్వంలో కియా పరిశ్రమను తీసుకొచ్చారని.. దీనికి అనబంధం ఎన్నో కంపెనీలు వచ్చి.. పెనుకొండ ప్రాంతం ఆటోమొబైల్ హబ్ గా మారిందన్నారు. గతంలో జగన్ ని చూస్తే పెట్టుబడుదారులు భయపడి పారిపోయే వారని.. ఇప్పుడు సీబీఎన్ అనే బ్రాండ్ తో మంత్రి లోకేష్ గారు పరిశ్రమలు తీసుకొస్తున్నారన్నారు. 23నెలల్లో 24లక్షల కోట్ల పెట్టుబడులు, 20లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా యుద్ధ విమానాలు తయారు చేసే పరిశ్రమ జిల్లాలో ఏర్పాటవుతోందన్నారు. దానికి శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

ఈ పత్రికా సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కమిటీ సభ్యులు తలారి ఆదినారాయణ, కొండవీటి భావన, సంగా తేజస్విని, సిమెంట్ పోలన్న, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ అర్షదుల్లా, క్లస్టర్ ఇంచార్జ్ లు సరిపుటి రమణ, సాకే లక్ష్మీనరసింహ, డిష్ నాగరాజు, వన్నురప్ప, రాజారావు, పొట్లూరి కేశవ నాయుడు, కాయగూరల శ్రీధర్, దళవాయి రమాదేవి, గోపాల్ గౌడ్, చేపల హరి, టిడిపి జిల్లా మీడియా కో ఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, మాజీ కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి నాయకులు మోహన్ కుమార్, కురుబ నారాయణస్వామి, నెట్టెం బాలకృష్ణ, బిల్డర్ రాము తదితరులు పాల్గొన్నారు

# 23 నెలల్లో రూ.3.61 లక్షల కోట్ల అప్పు




అనంతపురం, మే 13 (అనంత ప్రభ)
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో 23 నెలల్లోనే రూ.3.61 లక్షల కోట్లు అప్పు చేశారని.. ఆ డబ్బు ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు తెలియజేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రభుత్వ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురంలోని హెచ్ఎల్సీ కాలనీలో ఉన్న వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో రూ.3.32 లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.10 లక్షలు చేశారంటూ దుష్ప్రచారం చేశారని మండిపడ్డాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, డీబీటీ ద్వారానే రూ.2.73 లక్షల కోట్లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. నాన్ డీబీటీతో కలుపుకుంటే రూ.4.58 కోట్లు ప్రజలకు లబ్ధి కలిగిందన్నారు. కానీ చంద్రబాబు సీఎం అయ్యాక 23 నెలల్లోనే రూ.3.61 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు సూపర్‌సిక్స్ హామీలు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పి.. ఇప్పుడు గత ప్రభుత్వంలో అమలైన పథకాలను కూడా నిలిపివేశారన్నారు. సూపర్ సిక్స్‌లోని నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ వ్యవస్థ పూర్తిగా నీరుగారిపోయిందని, నెట్‌వర్క్ ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్పుగా తెచ్చిన డబ్బులన్నీ ఎక్కడికి వెళ్తున్నాయని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నా ప్రజా సమస్యలను పరిష్కరించడం కంటే వైసీపీని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడంపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పోలీసు శాఖను అడ్డుపెట్టుకొని పరిపాలన సాగిస్తోందని, ప్రజా సమస్యలు బయటకు రాకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నా జిల్లాలో రైతాంగ సమస్యలపై ప్రజాప్రతినిధులు కనీస సమీక్ష కూడా నిర్వహించడం లేదన్నారు. హంద్రీనీవా కాలువను 11 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరించాలని కోరారు. శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 780 అడుగుల నుంచే రోజుకు 7 టీఎంసీలకు తెలంగాణ తీసుకెళ్తోందన్నారు. 11 వేల క్యూసెక్కులతో హంద్రీనీవాను విస్తరిస్తే 40 రోజుల్లో 40 టీఎంసీలను తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. 2012 నుంచి కృష్ణా జలాలు వస్తున్నా ఆయకట్టుకు నీరందించలేని పరిస్థితి ఉందన్నారు. తక్షణం ఆయకట్టును స్థిరీకరించి 3.50 లక్షల ఎకరాలకు నీరందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, జిల్లా కేంద్రమైన అనంతపురంలోనే శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. అమరావతి చంద్రబాబుకు క్రెడిట్ కార్డుగా మారిందని విమర్శించారు. 2014 నుంచి 2019 వరకు తాత్కాలిక సచివాలయం, హైకోర్టు పేరుతో నిధులు దోపిడీ చేశారని, ఇప్పుడు కూడా అమరావతిలో అభివృద్ధి పేరుతో దోపిడీ కొనసాగుతోందన్నారు. అమరావతి మాత్రమే కాకుండా వెనుకబడిన ప్రాంతాల వైపు కూడా చూడాలని సూచించారు. అనంతపురం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎండిపోతున్న పంటలకు రక్షకతడులు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 70 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, ఆ కుటుంబాలకు రూ.7 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని కోరారు.

# మండల అభివృద్ధి అధికారికి కృత్రిమ గ్రహణం వీడేనా..!

- స్పెషల్ ఆఫీసర్ల సేవల ఉత్తుత్తేనా
- మండల వ్యాప్తంగా త్రాగునీరు అందక అల్లాడుతున్న గ్రామాలు
- అధికారుల సమన్వయ లోపం, ప్రజలకు తాగునీటి శాపం




కూడేరు, మే 13 (అనంత ప్రభ)
కూడేరు మండల వ్యాప్తంగా సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీల్లో వారి జాడ మాత్రం కనిపించడం లేదు. దాంతో గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ప్రత్యేక అధికారుల సేవలు ఉతుత్తవి గానే మిగిలిపోతున్నాయి.కాగా మండల అభివృద్ధి అధికారి కానీ, స్పెషల్ అధికారులు కానీ, ఆర్డబ్ల్యూ అధికారి కానీ, ప్రజలు తాగునీటి సమస్యలు అస్సలు పట్టడం లేదు. ఇది ఇలా ఉండగా మండల, గ్రామ పంచాయతీల అభివృద్ధి అధికారుల వారి సమన్వయ లోపం, అసమర్థతను కప్పిగించుకునేందుకు రాజకీయాన్ని ఉసిగొల్పుతూ ఉన్నత స్థాయి అధికారులును సైతం భయభ్రాంతులకు గురి చేయడంతో మనకెందుకు వచ్చిన సమస్య అన్నట్టుగా... పనిచేయని మండల స్థాయి అభివృద్ధి అధికారులపై చర్యలకు ఉపక్రమించడానికి ఉన్నతాధికారులు వెనుకంజ వేస్తున్నారు. దాంతో మండల అభివృద్ధి అధికారులకు రాజకీయ జోక్యం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది.కాగా గతంలో అయితే ఆయా గ్రామ సర్పంచ్లు ఉండేవారు వారి ఆయా పంచాయతీల్లో గ్రామ ప్రజలకు సమృద్ధిగా త్రాగునీటి ని అందించి ప్రజల సమస్యను తీర్చేవారు. కానీ సర్పంచుల పదవీకాలం ముగేయడంతో గ్రామపంచాయతీ అధికారులకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటి నుండి అధికారుల సమన్వయ లోపంతో అధికారి నువ్వా నేనా అన్నట్టుగా తయారై ప్రజలకు సాగినీటి కష్టాలను సృష్టిస్తున్నారు. అసలే ఎండాకాలం గ్రామాల్లో త్రాగునీరు సరిగా సరఫరా లేక ప్రజలు నాన్న అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో అయితే ఏకంగా తోటలోకి వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. మరికొన్ని గ్రామాల్లో పంచాయతీ బోర్ల నుండి నుండి ప్రధాన ట్యాంకులకు నీరు సరఫరా కావడం లేదు. మరి ఇంత జరుగుతా ఉన్న అధికారులకు మాత్రం ప్రజల సమస్యలు అస్సలు పట్టించుకోవడం లేదు. మండల అభివృద్ధి అధికారి, స్పెషల్ అధికారులు, గ్రామ పంచాయతీల సెక్రటరీల సమన్వయం లోపం వల్లే ప్రజలు తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని దాంతో స్పెషల్ అధికారులు, మరియు పంచాయతీ అధికారులతో మండల అభివృద్ధి అధికారి సమర్థవంతంగా పని చేయించలేకపోతున్నారని దాంతో రామేశ్వరం పోయిన శనీశ్వరం మాత్రం పోలేదన్నట్టుగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వ్యవహారం దారుణంగా తయారైందని గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ బోర్లు సరిగా మరమ్మతులు చేయకపోవడంతో త్రాగినీటి సమస్యలు మొదలయ్యాయని కాగా ప్రాజెక్టు వాటర్ కు అయితే రాజకీయ, కాంట్రాక్టర్ల గ్రహణం పట్టడంతో రిజర్వాయర్ నుంచి ఒక ఇంచు కూడా నీరు ముందుకు కదలడం లేదు. కనీసం గ్రామాల్లో పంచాయతీ బోర్లు అయిన పనిచేస్తాఏమో అనుకుంటే వాటికి కూడా స్పెషల్ అధికారులకు సమన్వయ గ్రహణం పట్టడంతో పంచాయతీ సెక్రటరీల కు ఆడింది ఆటపాడింది పాటగా మారిపోయింది. దాంతో ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీర్చే నాధుడే కరవయ్యారు. అయితే వీరందరికీ కృత్రిమ గ్రహణాలన్నీ వీడేలోపు ఎండాకాలం కాస్త దాటిపోతుంది. అప్పుడు ఎన్చెక్క మరమ్మత్తుల పేరుతో బిల్లలు రూపంలో ప్రజాధనాన్ని దోచుకోవడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గతంలో కూడా ప్రజాధనం దుర్వినియోగం అయిన పరిస్థితులు ఎన్నో చూసాం, మరి ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారులు ప్రత్యేక అధికారులు పంచాయతీ సెక్రెటరీ ప్రజలకు తాగునీటి కష్టాలు తీరుస్తారో లేదో వేచి చూద్దాం

# తొలకరి వర్షాలకే విత్తనం వేయాలి

యాడికి, మే 13 (అనంత ప్రభ)
వర్షాలు ప్రారంభమయ్యే ముందే రైతులు తొలకరి వర్షాలకే విత్తనాలు వేసి సాగుకు సిద్ధం కావాలని గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు సూచించారు. యాడికి మండలంలోని నిట్టూరు రైతు సేవ కేంద్రంలో మంగళవారం రైతులకు పీఎండీఎస్ (తొలకరి వర్షాలకే విత్తనం వేయుటకు సమాయత్తం) కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎండీఎస్ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రైతులు ఈ నెలలోనే 25 రకాల విత్తనాలను బీజామృతం, ఘనజీవామృతంతో శుద్ధి చేసి ముందస్తుగా విత్తినట్లయితే తక్కువ వర్షపాతం ఉన్నా మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ విధానంతో ఏడాది పొడవునా ఆదాయం పొందే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు రక్షణ కవచంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తక్కువ నీటితో సాగు సాధ్యమవడంతో పాటు భూమి సారవంతత పెరిగి, అధిక ఉష్ణోగ్రతల ప్రభావాన్ని కూడా తగ్గించవచ్చన్నారు. ప్రకృతిని సంరక్షిస్తూ రైతు ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.



అనంతరం వ్యవసాయ సిబ్బంది, రైతు సేవ కేంద్రం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలోని ప్రతి గ్రామంలో రైతులకు పీఎండీఎస్ విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కువ మంది రైతులు ఈ పద్ధతిలో సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, గ్రామ వ్యవసాయ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా లీకేజ్ కు నైతిక బాధ్యత కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖదే



- ఎన్ టి ఏ ఏజెన్సీని తక్షణమే రద్దు చేయాలి
- వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి

అనంత, మే 13 (అనంత ప్రభ)
దేశవ్యాప్తంగా మే 4వ తేదీన జరిగినటువంటి నీట్ ప్రవేశ పరీక్షలలో విద్యార్థులు 20 లక్షలకు పైగా రాశారు. ఈరోజు పేపర్ లీకేజ్ జరిగిందని పరీక్షను రద్దు చేయడం జరిగింది. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంజునాథరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేద మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు పైగా ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యను పూర్తి చేసుకొని నీట్ ప్రవేశ పరీక్ష ప్రిపేర్ అయ్యి పరీక్ష రాస్తే ఇప్పుడు పరీక్ష పేపర్ లీకేజ్ అయిందని నీటి పరీక్షను రద్దు చేయడం జరిగిందన్నారు. నీటి ప్రవేశ పరీక్షకు విద్యార్థులు అప్లై చేసుకుని చాలా రోజుల నుంచి ప్రిపేర్ అయ్యి వివిధ జిల్లాల నుంచి వివిధ జిల్లాలకు పోయి పరీక్ష రాస్తే ఈరోజు పేపర్ లీకేజ్ అయిందని రద్దు చేశారు. విద్యార్థుల సమయాన్ని కేంద్ర ప్రభుత్వం వృధా చేయడమే కాకుండా వాళ్ళ ఆశలను పోయే విధంగా చేసిందని మండిపడ్డారు. గత సంవత్సరం కూడా ఇదే తరహాలో హర్యానా బీహార్ రాష్ట్రాలలో నీట్ పరీక్ష పేపర్ను 30 లక్షల నుంచి 50 లక్షల రూపాయల వరకు అమ్ముకొని లీకేజ్ చేశారని గుర్తు చేశారు మరి ఈ సంవత్సరం కూడా అదే తరహాలోనే డబ్బులకు నీట్ పేపర్ ను అమ్ముతున్నారని మండిపడ్డారు. చాలామంది విద్యార్థులు బాగా చదువుకొని నీట్ ప్రవేశ పరీక్షలో సీటు కొట్టాలన్న ఆశతో పరీక్ష రాస్తే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేపర్ ను లీకేజ్ చేయడం జరిగిందన్నారు. దానివల్ల విద్యార్థుల జీవితాలు తీవ్రంగా నష్టపోతాయని కేంద్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఎన్ టి ఏ ఏజెన్సీ ద్వారా నీటి ప్రవేశ పరీక్షను కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుంచి నిర్వహిస్తా ఉంది ఈ కొన్ని సంవత్సరాలలోనే రెండుసార్లు లీకేజ్ కావడం కేంద్ర ప్రభుత్వం నీటి ప్రవేశ పరీక్ష పైన ఎంత శ్రద్ధ చూపిస్తా ఉందొ అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి నీటి ప్రవేశ పరీక్ష లీకేజ్ ఘటన పైన ఇది రెండవసారి జరగడం దీనికి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో ఏ రాష్ట్రాలకు సంబంధించి ఆ రాష్ట్రాలలో నీటి ప్రవేశ పరీక్ష ఏర్పాటు చేసేవారని గుర్తు చేశారు. ఆ సందర్భంలో ఎప్పుడూ కూడా నీట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పేపరు లీకేజ్ జరిగినప్పటికీ పేపర్ లీక్ కాలేదన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నీ ప్రవేశ పరీక్షను డబ్బులకు అమ్ముకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని కేంద్ర విద్యా శాఖ నిర్లక్ష్యం వల్లనే ఇలా రెండు సంవత్సరాల లో పేపర్ లీకేజ్ కావడం జరిగిందని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎన్ టి ఏ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు

AP 4PG 14- 5- 2026 THURSDAYqxp_Layout 1 14-05-2026 06:56 AM Page 2



## కొట్టె విజయ భాస్కర్ రెడ్డిని పరామర్శించిన కేతిరెడ్డి



యాడికి, మే 13 (అనంత ప్రభ )
యాడికి మండలం వెంగన్నపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టె విజయ భాస్కర్ రెడ్డి ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకుని అనంతపురంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆయనను పరామర్శించారు. వైద్యుల సూచనల మేరకు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని ప్రజాసేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా తాండ్ర విక్రమ్ వివాహ వేడుకలు



యాడికి, మే 13 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కీర్తిశేషులు తాండ్ర శ్రీనివాసులు కుమారుడు, టిడిపి నాయకుడు తాండ్ర విక్రమ్ వివాహ వేడుకలు బుధవారం యాడికిలోని శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో వైభవంగా జరిగాయి. తాండ్ర విక్రమ్ వెంకట జాహ్నవి వివాహ వేడుకకు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించారు. వివాహ వేడుకల్లో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమ నాయుడు, మాదాల అనిల్, పరిమి చరణ్, తిరంపురం నీలకంత, దడియాల ఆది, నంద్యాల రంగస్వామి, వద్ది రాజశేఖర్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు

## సిమెంట్ ఫ్యాక్టరీల్లో అమోనియం నైట్రేట్ నిల్వల తనిఖీ





యాడికి, మే 13 (అనంత ప్రభ )
యాడికి మండలంలోని సాగర్, ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీల్లో నిల్వ ఉంచిన అమోనియం నైట్రేట్ నిల్వలను తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. నిల్వల భద్రతా ప్రమాణాలు, నిర్వహణ విధానాలు, స్టాక్ రికార్డులను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో యాడికి ఎస్ఐ గోపాల్, ఫైర్ ఆఫీసర్ మధుబాబు, రెవెన్యూ సిబ్బంది, ఫ్యాక్టరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత : గుమ్మనూరు ఈశ్వర్




గుత్తి, మే 13 (అనంత ప్రభ )
గుత్తి పట్టణం సత్ర మిట్ట దగ్గర ఉన్న నిజామా షాదీ ఖాన్ ఫంక్షన్ హాల్ వెనకాల ఉన్న ఎస్వి జూనియర్ కాలేజ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇన్చార్జి యువనేత గుమ్మనూరు ఈశ్వర్. ఈ సందర్భంగా ముందుగా యువనేత గుమ్మనూరు ఈశ్వర కి కాలేజీ యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. అనంతరం యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ఎస్వి జూనియర్ కాలేజ్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్ది మంచి మార్గంలో పెట్టాలంటే ఉపాధ్యాయుల బాధ్యత అని తెలిపారు. అంతేకాకుండా ఎంసెట్ క్లాసులను కూడా నిర్వహించబడతాయని తెలపడం జరిగింది. ఎస్వి జూనియర్ కాలేజ్ గుత్తి మండలంలో అతి తక్కువ ఫీజు పెట్టారనీ కావున గుంతకల్ నియోజకవర్గం విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని తెలిపారు. గుత్తి మండలంలో ఎస్వి జూనియర్ కాలేజ్ ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకున్నారు. అనంతరం కాలేజీ యాజమాన్యానికి శుభాభినందనలు తెలియజేశారు. ఎస్వి జూనియర్ కాలేజ్ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం గుత్తి పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం పునః నిర్మాణానికి నిధులు మంజూరు



ఆత్మకూరు, మే 13 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో వెలిసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం పునః నిర్మాణానికి, ఆలయ అభివృద్ధికి గాను దేవదాయ శాఖ నుండి సుమారు రూ – 6,70,00,000/– అక్షరాలా ఆరు కోట్ల డెభై లక్షల రూపాయలు మంజూరు చేసినటువంటి రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డి దేవదాయ శాఖ నుండి ఈ నిధులు మంజూరు చేయుటలో ఎంతో కృషి చేసిన రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ మరియు ఆత్మకూరు మండల ఇంచార్జ్ ధర్మవరపు బాలాజీ కి దేవస్థానం తరుపున ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు , ఆలయ కార్యనిర్వహణాధికారి, ట్రస్ట్ చైర్మన్ మరియు దేవాలయ అర్చకలు ఆలయ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు

## జిల్లాలో కిశోర్ వికాసం కార్యక్రమాన్ని నిర్వహించిన రెడ్స్, చైల్డ్ వెల్ఫేర్



అనంత, మే 13 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలో రెడ్స్ సంస్థ ఔ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "కిశోర్ వికాసం" కార్యక్రమంపై విస్తృత స్థాయి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలబాలికల సమగ్ర అభివృద్ధి, జీవన నైపుణ్యాలు, ఆరోగ్య పరిరక్షణ, విద్య ప్రాముఖ్యత మరియు బాలల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.
ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ నిర్వాహకులు ప్రస్తుతం సమాజంలో బాల్య వివాహాలు, పాఠశాల మధ్యలోనే చదువు మానేయడం, బాల కార్మిక వ్యవస్థ, లైంగిక వేధింపులు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇటువంటి సమస్యల నుండి పిల్లలను రక్షించేందుకు కిశోర్ వికాసం కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో భాగంగా బాలబాలికలకు జీవన నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా టైమ్ మేనేజ్‌మెంట్, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా బాలల భద్రత దృష్ట్యా గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, చైల్డ్ హెల్ప్‌లైన్ సేవల గురించి కూడా వివరంగా తెలియజేస్తున్నామని చెప్పారు.
బాల్య వివాహాల నివారణకు గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు, పాఠశాల కార్యక్రమాలు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. తెలిపారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం ఉంటుందని వివరించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, పిల్లల భవిష్యత్తు కోసం బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.
అలాగే యువతలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు కౌన్సెలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే వాతావరణాన్ని కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని, కిశోర దశలో సరైన మార్గదర్శకత్వం లభిస్తే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత కలిసి పనిచేస్తే బాలల రక్షణ మరియు అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగు నీటిని తీర్చలేని అభివృద్ధి అధికారులు

- స్పెషల్ ఆఫీసర్ల సేవల ఉతుత్తేనా
- మండల వ్యాప్తంగా త్రాగునీరు అందక అల్లాడుతున్న గ్రామాలు
- అధికారుల సమన్వయ లోపం, ప్రజలకు తాగునీటి శాపం





కూడేరు, మే 13 (అనంత ప్రభ)
కూడేరు మండల వ్యాప్తంగా సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీల్లో వారి జాడ మాత్రం కనిపించడం లేదు. దాంతో గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ప్రత్యేక అధికారుల సేవలు ఉతుత్తవి గానే మిగిలిపోతున్నాయి. కాగా మండల అభివృద్ధి అధికారి కానీ, స్పెషల్ అధికారులు కానీ, ఆర్డబ్ల్యూ అధికారి కానీ, ప్రజలు తాగునీటి సమస్యలు అస్సలు పట్టడం లేదు. ఇది ఇలా ఉండగా మండల, గ్రామ పంచాయతీల అభివృద్ధి అధికారుల వారి సమన్వయ లోపం, అసమర్థతను కప్పిగించుకునేందుకు రాజకీయాన్ని ఉసిగొల్పుతూ ఉన్నత స్థాయి అధికారులును సైతం భయభ్రాంతులకు గురి చేయడంతో మనకెందుకు వచ్చిన సమస్య అన్నట్టుగా... పనిచేయని మండల స్థాయి అభివృద్ధి అధికారులపై చర్యలకు ఉపక్రమించడానికి ఉన్నతాధికారులు వెనుకంజ వేస్తున్నారు. దాంతో మండల అభివృద్ధి అధికారులకు రాజకీయ జోక్యం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది. కాగా గతంలో అయితే ఆయా గ్రామ సర్పంచ్లు ఉండేవారు వారి ఆయా పంచాయతీల్లో గ్రామ ప్రజలకు సమృద్ధిగా త్రాగునీటి ని అందించి ప్రజల సమస్యను తీర్చేవారు. కానీ సర్పంచుల పదవీకాలం ముగేయడంతో గ్రామపంచాయతీ అధికారులకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటి నుండి అధికారుల సమన్వయ లోపంతో అధికారి నువ్వా నేనా అన్నట్టుగా తయారై ప్రజలకు సాగినీటి కష్టాలను సృష్టిస్తున్నారు. అసలే ఎండాకాలం గ్రామాల్లో త్రాగునీరు సరిగా సరఫరా లేక ప్రజలు నాన్న అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో అయితే ఏకంగా తోటలోకి వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. మరికొన్ని గ్రామాల్లో పంచాయతీ బోర్ల నుండి నుండి ప్రధాన ట్యాంకులకు నీరు సరఫరా కావడం లేదు. మరి ఇంత జరుగుతా ఉన్న అధికారులకు మాత్రం ప్రజల సమస్యలు అస్సలు పట్టించుకోవడం లేదు. మండల అభివృద్ధి అధికారి, స్పెషల్ అధికారులు, గ్రామ పంచాయతీల సెక్రటరీల సమన్వయం లోపం వల్లే ప్రజలు తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని దాంతో స్పెషల్ అధికారులు, మరియు పంచాయతీ అధికారులతో మండల అభివృద్ధి అధికారి సమర్థవంతంగా పని చేయించలేకపోతున్నారని దాంతో రామేశ్వరం పోయిన శనీశ్వరం మాత్రం పోలేదన్నట్టుగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వ్యవహారం దారుణంగా తయారైందని గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ బోర్లు సరిగా మరమ్మతులు చేయకపోవడంతో త్రాగినీటి సమస్యలు మొదలయ్యాయని కాగా ప్రాజెక్టు వాటర్ కు అయితే రాజకీయ, కాంట్రాక్టర్ల గ్రహణం పట్టడంతో రిజర్వాయర్ నుంచి ఒక ఇంచు కూడా నీరు ముందుకు కదలడం లేదు. కనీసం గ్రామాల్లో పంచాయతీ బోర్లు అయిన పనిచేస్తాఏమో అనుకుంటే వాటికి కూడా స్పెషల్ అధికారులకు సమన్వయ గ్రహణం పట్టడంతో పంచాయతీ సెక్రటరీల కు ఆడింది ఆటపాడింది పాటగా మారిపోయింది. దాంతో ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీర్చే నాథుడే కరవయ్యారు. అయితే వీరందరికీ కృత్రిమ గ్రహణాలన్నీ వీడేలోపు ఎండాకాలం కాస్త దాటిపోతుంది. అప్పుడు ఎన్చెక్క మరమ్మత్తుల పేరుతో బిల్లలు రూపంలో ప్రజాధనాన్ని దోచుకోవడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గతంలో కూడా ప్రజాధనం దుర్వినియోగం అయిన పరిస్థితులు ఎన్నో చూసాం, మరి ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారులు ప్రత్యేక అధికారులు పంచాయతీ సెక్రెటరీ ప్రజలకు తాగునీటి కష్టాలు తీరుస్తారో లేదో వేచి చూద్దాం

## ప్రతిభా పురాష్కారాల కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేనిని ఆహ్వానించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్




కళ్యాణదుర్గం, మే 13 (అనంత ప్రభ )
కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 16.05.2026న ఉదయం 09.00 గంటలకు శ్రీ వాసవి కల్యాణమంటపంలో ప్రతిభా పురష్కారాల అందజేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారిని ఆహ్వానించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దెనాయక్, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు..

## నూతన కమిటీ సభ్యులను సన్మానించిన జనసేన పార్టీ ఇంచార్జి గౌతమ్ కుమార్



ఉరవకొండ, మే 13 (అనంత ప్రభ)
ఉరవకొండ మండల కేంద్రంలోని బుధవారం రోజున ప్రభుత్వ ఆసుపత్రి నందు నూతనంగా నియమితులైన హాస్పిటల్ కమిటీ సభ్యులకు తిమ్మప్ప , సుదర్శన, సరస్వతి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి సన్మానించి మీ సేవాభావం నాయకత్వం మరియు సమాజ అభివృద్ధి పట్ల ఉన్న అంకితభావనతో ఉరవకొండ ప్రభుత్వ హాస్పిటల్ మరింత అభివృద్ధి చెందాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో మీ పాత్ర విశేషంగా ఉండాలని మీ పదవీకాలం విజయవంతంగా సాగాలని జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జి గౌతమ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికర్జున, మణికుమార్, అనిల్ పాల్గొన్నారు.

## గోవర్ధన్ పెళ్లి వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



కూడేరు, మే13 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని ఎంఎం హళ్లి గ్రామంలో గోవర్ధన్, మహేశ్వరి పెళ్లి వేడుక వైభవంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకకు ఉరవకొండ నియోజకవర్గం మాజీ విశ్వేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ దేవా, టీ.ఆది. కె.ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు

## వైద్య పరీక్షలు నిర్వహించిన పీహెచ్సీ డాక్టర్ ఉషారాణి



కూడేరు, మే 13 (అనంత ప్రభ)
కుడేరు మండల పరిధిలోని చోళసముద్రం గ్రామంలో పిహెచ్సి డాక్టర్ ఉషారాణి బుధవారం రోజున 104 ద్వారా ప్రాథమిక ఆరోగ్య సేవలను నిర్వహించారు. స్థానిక గ్రామం నందు వైద్య సేవలను ఉపయోగించుకోవడానికి వచ్చినటువంటి గ్రామ ప్రజలకు బిపి, షుగర్ రక్తహీనత తదితర వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులను పంపిణీ చేశారు.

## పుట్టపర్తిలో భారీ పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధికి కొత్త దిశ

పుట్టపర్తి, మే 13 (అనంత ప్రభ )
పుట్టపర్తి నియోజకవర్గంలో భారీ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఈప్రాంత అభివృద్ధికి కొత్త దిశ దక్కనుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.
పుట్టపర్తిలో లక్ష కోట్ల వ్యయంతో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఎంతో కృషి చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఆమడగూరులో రూ.51 వేల కోట్లతో రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుండటం నియోజకవర్గ రూపురేఖలను పూర్తిగా మార్చివేస్తుందని పేర్కొన్నారు. ఈ పరిశ్రమలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో సాధ్యమైందన్నారు. పుట్టపర్తిలో 650 ఎకరాలలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ ఈ ప్రాంతంపై ఆసక్తి చూపారని అందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సత్యసాయిబాబా నడయాడిన పుణ్యక్షేత్రంపై ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక అభిమానం ఉందని గత ఏడాదిలో సత్య సాయి బాబా శతజయంతోత్సవాలకు విచ్చేసిన సందర్భంగా ఈ ప్రాంత ప్రజలపై ప్రత్యేక అభిమానంతో పరిశ్రమలు ఏర్పాటుకు ఎంతో మొగ్గు చూపారని కొనియాడారు. ఈనెల 15న పుట్టపర్తికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మరియు కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తోపాటు ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇతర మంత్రులు పర్యటన సందర్భంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కేంద్ర రక్షణ శాఖ అధికారులు జిల్లా ప్రభుత్వ అధికారులు తదితరులు కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు.
ఈ పరిశ్రమల ద్వారా క్షేత్రస్థాయిలో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే దేశ అభివృద్ధి దిశగా పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మే 15న పుట్టపర్తిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సతీష్ బాబు, కేంద్ర రక్షణ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పుట్టపర్తి ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు.









## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు

తలకాయ మాంసం - అరకిలో
ఉల్లిపాయ - ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు - రెండు స్పూన్లు
కారం - ఒక స్పూను
పసుపు - ఒక స్పూను
గరం మసాలా - ఒక స్పూను
కొత్తమీరు తరుగు - నాలుగు స్పూనులు
ధనియాల పొడి - ఒక స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
కొబ్బరి తురుము - ఒక స్పూను
మిరియాల పొడి - అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా

1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి

ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.


ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.

దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.
ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..



ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.

వీటిమూలల్లో కర్పూరం, నాప్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ-స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.

అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.

తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.

ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.
మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు
పంచదార - 200 గ్రాములు
కోవా - అర కప్పు
నెయ్యి - రెండు స్పూనులు
యాలకుల పొడి - ఒక టీస్పూను
జీడిపప్పులు - నాలుగు
కిస్‌మిస్‌లు - ఎనిమిది

తయారీ ఇలా

1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెట్టి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...
పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

## సమ్మర్‌లో మీ ఇల్లు ఇలా క్లీన్ చేస్తే అలర్జీలు దూరం..

ఇల్లు క్లీన్ చేయాలని అనుకుంటారు. కానీ, అనుకున్న విధంగా చాలా మంది క్లీన్ చేయలేరు. కిటికీలు, తలుపులు ఇలాంటివాటిని వదిలేస్తారు. అక్కడ దుమ్ము లేదని వదిలేస్తారు. కానీ, ఇది వదిలేసేంత ఈజీ కాదు. అక్కడ దుమ్ము పేరుకుపోయి ఇంటిని మురికిగా మారుస్తాయి.
ఇంట్లో దుమ్ము, ధూళి పేరుకుపోవడం వల్ల ధూళి పురుగులు ఆ ప్రాంతంలో స్థిరపడతాయి. ఇవన్నీ కూడా దుప్పట్లు, దిండ్లు, సోఫా, ఇలా వాడే వస-త్తువుల్లోకి చేరతాయి. దీంతో అలర్జీలు వస్తాయి. కంటికి కూడా కనిపించని ఇలాంటి చిన్న పురుగులు ఉబ్బసం, అలర్జీలకు కారణమవుతాయి.

ఎండాకాలంలో ఎక్కువగా..

మిగతా రోజులతో పోల్చితే ఎండాకాలంలో ఎక్కువగా దుమ్ము ఉంటుంది. ఈ సమయంలో ఇంట్లో దుమ్ము పేరుకుపోతుంది. కాబట్టి, ఈ సమయంలో రెగ్యులర్‌గా క్లీన్ చేయడం మంచిది.

ఇలా కాకుండా ఉండేందుకు..

మీరు కిటికీలు, తలుపులని రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. కర్టెన్స్ కూడా క్లీన్ చేయడం మంచిది.

చాలా మంది కార్పెట్స్ వాడతారు. దీనిపై చాలా వరకూ దుమ్ము ఉంటుంది. ఇవి అటు నుంచి బెడ్స్ దాకా చేరతాయి. కాబట్టి, వీటిని కూడా మీరు రెగ్యులర్‌గా క్లీన్ చేయాలి.

పెంపుడు జంతువులు ఉంటే..


ఇంట్లో పెంపుడు జంతువులు పిల్లులు, కుక్కుల, ఇలా కొన్ని జంతువులు ఉంటే వాటి బొచ్చులో చాలా రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. అందుకోసం వాటిని ఎప్పటికప్పుడు స్నానం చేయించడం, వాటి బొచ్చుని కట్ చేయడం చేస్తుండాలి.

ఇన్ని చేసినా కొన్నిసార్లు దుమ్ము, సూక్ష్మ క్రిములు పూర్తిగా పోవు. ఎప్పటికప్పుడు క్లీన్ చేయడమే వీటిని దూరం చేయడానికి ముఖ్య మార్గం.

అదే విధంగా, చాలా మంది పరుపులు వాడతారు. వీటిని ఎలా మెంటెయిన్ చేయాలో తెలియదు. వాటి కోసం వాక్యూమింగ్, బెడ్‌షీట్స్ రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. దీని వల్ల అలెర్జీ కారకాలని దూరం చేయొచ్చు. వీటిని మీరు మీకు ఫ్రీగా ఉన్న రోజు చేయొచ్చు. అయితే, చాలా మంది దీనిని ఆదివారం రోజున పెట్టుకుంటారు. దీంతో ఆ రోజు కూడా వర్క్ చేసిన ఫీల్ వస్తుంది. అలా కాకుండా రోజు ఓ పావు గంట వారం పాటు ఒక్కో రోజు ఒక్కో రూమ్ అన్నట్లుగా చేయండి. మీకు అలసట ఉండదు.


దుమ్ము దులిపేందుకు..

ఇంట్లోని దుమ్ము దులిపేందుకు మీరు వాక్యూమ్ క్లీనర్ వాడొచ్చు. లేని వారు పొడి బట్టని తీసి దులపొచ్చు. ఇది క్లీన్ చేసిప్పుడు మీరు మాస్క్ వేసుకోవడం మంచిది. ఆ తర్వాత మైక్రో ఫైబర్ క్లాత్, డస్టర్‌తో ఓ సారి డీప్ క్లీన్ చేస్తే మంచిది.



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు పుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com